# క్రైస్తవులతో దేవుని నిబంధన

## ఎడ్డీ క్లోయర్

క్రొత్త పాత నిబంధనల మధ్య ఉన్న ప్రధానమైన వ్యత్యాసాలలో ఒకటి దేవుని సంకల్పంలో హృదయము యొక్క స్థానం. "వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయములమీద వాటిని వ్రాయుదును నేను వారికి దేవుడనై యుందును వారు నాకు ప్రజలైయుందురు" అని దేవుడు సెలవిచ్చాడు (హెబ్రీ. 8:10బి). దేవుడు, తన క్రొత్త ఒప్పందంలో, ప్రతి క్రైస్తవునిలో ఒక నూతనమైన విశ్వాస్యతను ప్రేరేపిస్తున్నాడు. సంఘమంటే దేవుని "నూతన హృదయపు" జనులు.

ఒక వ్యక్తి పాత నిబంధనలోనికి భౌతిక జన్మద్వారా ప్రవేశిస్తాడు. కుటుంబపు ఏర్పాటునుబట్టి అతడొక ఇశ్రాయేలీయుడు, ఆత్మ సంబంధమైన తీర్మానాన్ని బట్టికాదు. తత్ ఫలితంగా, ప్రతి యూదుల బిడ్డకు దేవునితో తనకున్న సంబంధాన్ని నేర్పించవలసి ఉంటుంది. జన్మవద్దనుండి యూదుల బిడ్డ దేవునితో ఒక ప్రత్యేకమైన సంబంధంలో ప్రవేశించినా, అది అతనికి తెలియదు లేక అతని తల్లిదండ్రులచేత సరిగా బోధింపబడే వరకు అది వానికి అర్థం కాదు. వారు ఎవరైయున్నారో పిల్లలు బోధింపబడడం మాత్రమే కాదు, వారి పోలిక లేక సమత్వము మరియు దేవుని పట్ల వారి బాధ్యతలు, ఆయన వారిని ఏర్పరచబడిన జనంగా చేసికొన్న సంగతి వారికి జ్ఞాపకం చేయడానికిగాను ఉపదేశపు కార్యక్రమం కొనసాగింపబడింది.

ఏదియెలాగున్నా, క్రొత్త నిబంధనలోనికి ఆత్మసంబంధమైన జన్మవలన ప్రవేశం జరుగుతుంది. అది దేవుని చిత్తాన్ని అంగీకరించి ఆయనకు విధేయతను కనుపరచిన విశ్వాసమై ఉంటుంది. దేవుని గూర్చిన జ్ఞానం లేకుండను, ఆత్మసంబంధమైన ఆయన రాజ్యంలో ప్రవేశించాలని ఎరిగిన నిర్ణయం లేకుండగను క్రొత్త జన్మ జరుగదు (యోహాను 6:44, 45). దేవుని రాజ్యంలో ఉన్న ప్రతి ఒక్కడు రక్షణ సందేశాన్ని విన్నవాడై (రోమా 10:17), ఆ సందేశాన్ని అందుకుని అంగీకరించినవాడై (అపో. 2:41). ఆ సందేశాన్ని విశ్వాస విధేయతలతో కార్యం జరిగించడానికి కోరుకుని ఉండాలి (అపో. 2:40).

దేవుని ధర్మవిధులు క్రైస్తవుల హృదయాల మీద వ్రాయబడియుంటాయి. విశ్వాసము ప్రేమ అనేవి పుట్టించే శక్తివలన ఆయన చిత్తాన్ని జరిగించాలనే బుద్ధి మనకు కలుగుతోంది (1 యోహాను 5:3). ఆయన సందేశం తొలిగా విశ్వాసం విధేయత మన హృదయాల్లో పుట్టిస్తుంది. మనం ఆయన పిల్లలుగా రూపొందుతాం. ఆయన ప్రేమ మరియు కృప మీద ధ్యానం నిలుపుకొంటూ, మన హృదయాలను తెరిచి ఉంచుతూ, అనుదినం ఆయనతో నడుస్తూ మన హృదయాలను నిలుపుకుంటాం.